జీవశాస్త్రం : ప్రాచీనదశ

మానవాభ్యుదయానికి తోడ్పడిన విజ్ఞానంలో జీవశాస్త్రానికి సంబంధించినది ఎంతో ప్రాముఖ్యం గలది. ఈ విజ్ఞానాన్ని మానవుడు రాతియుగం ఆరంభదశనుండి సంపాదిస్తూ వచ్చాడనటానికి సంకేతాంశేదు' ఎందుచేతనంటే మానవుడి ఆహారం, ఆరోగ్యం, ఆయుర్దాయం ఈ జ్ఞానంపైనే ఆధారపడి ఉన్నాయి.

మానవుడు వేటగాడుగా జీవిస్తూ, గుహలలో నివసించే కాలంలోనే అతనికి ఔషధిత్తుల ప్రాముఖ్యమూ, గుండెయొక్క ప్రాముఖ్యమూ తెలుసు ఏ జంతువు గుండె ఎక్కడ ఉంటుందో తెలియటం అతని వేటకు చాలా అవసరం. ఆనాటి మానవులు నివసించిన గుహలలో, ఆ మానవులు వేటాడిన బొమ్మలు చిత్రించి ఉండటమే గాక, ఎక్కడ కొడితే ఆ జంతువు ఒక్క దెబ్బకు చచ్చేదీ గుర్తుపెట్టి ఉంది. మాటవరసకు ఆనాటి జంతువులు కూడా ఈనాటివి. పిల్లం బులూ పట్టుకుని మానవుడితో సమంగా పోరాడగలిగినా మానవుడే గెలిచి ఉండేవాడు. ఎందుకంటే ఆనాటి మనిషికుండిన జీవశాస్త్ర జ్ఞానం ఏ జంతువుకూ ఎన్న దూ లేదు.

ఆదే విధంగా ఆదిమానవులు విత్తు నుంచి చెట్టు వస్తుందని తెలుసు కున్నాడు. తమ ఆహారంకోసమూ, ఆయుధాలకోసమూ, అగ్నికోసమూ పనికివచ్చే చెట్లను రక్షించి, పెంచి, పోషించటమేగాక, కొంతకాలానికి వారు తమకు పనికివచ్చే వృక్షజాతులనూ, పైరు జాతులను కృత్రిమంగా ఉత్పత్తికూడా చేయగలిగారు. ఆ కాలపు అంధ యుగంలో మానవుల కాపాటి జీవశాస్త్ర పరిజ్ఞానం ఉంటుందని విశ్వసించలేక ఆధునిక యుగంలో కొందరు శాస్త్రజ్ఞులు, గోధుమలూ, వరి మొదలైన సస్యాల ప్రాకృత స్వరూపాలకోసం తెగ వెతికి విఫలులైనారు. ఈ సస్యాలు కృత్రిమంగా సృష్టి అయినవి, వీటికి ప్రాకృత స్వరూపాలు లేవు.

అలాగే ఆది కాలపు మానవులు వ్యాధినివారణకు పనికి వచ్చే అనేక ఓషధులనూ, ఔషధాలనూ, శస్త్ర చికిత్స వగైరా ప్రక్రియలనూ కూడా కనిపెట్టారు. వీనిని బట్టి ఆది కాలపు మానవుల సైతం తమ ఆహారం, ఆరోగ్యం, ఆయుర్దాయాలు పెంచుకునే టందు శ్రద్ధవహించి, మైన జీవశాస్త్ర జ్ఞానాన్ని సంపాదించుకున్నదీ, ఈ విజ్ఞానాన్ని సాధించటానికి వారు మొదట్లో తాము వేటాడినజన జంతువులనూ, తరువాత తాము పుట్టించి చేసిన జంతువులనూ పూర్తిగా ఉపయోగించుకున్నారనటానికి సందేహంలేదు.

అయినా ఆనాటి మానవుల జీవితం అసమగ్రమైనదే. రాతి యుగంలో మనుష్యులు 40 ఏళ్ళు దాటి జీవించలేదని ప్రస్తావన చేయబడింది. ఈ అంచనా నిజమే కావచ్చు. ఈ ఆధునిక యుగంలో, ఇంత జీవశాస్త్ర జ్ఞానమూ, ఆధునిక వ్యవసాయ సౌకర్యాలూ, ఆరోగ్యశాస్త్ర జ్ఞానమూ, ఔషధాలూ, వైద్యులూ ఉండి కూడా అనేక దేశాలలో తిండి లేక చచ్చేవారున్నారు మందులు లేక చచ్చేవారున్నారు. మన దేశంలో 27 ఏళ్ళు దాటినవాడిది అదు పు ఆయుర్దాయమే! అందుచేత, పరిమితమైన జీవశాస్త్రజ్ఞానంగల ఆది మానవులు మనమనిచూసి ఆటే నిర్లక్ష్యపడనవకరం ఉండదు.

క్రమంగా జాగరూకత అభివృద్ధి అయినకొద్దీ జీవశాస్త్రపరిజ్ఞానం అభివృద్ధిఅయింది. ముఖ్యంగా మనదేశంలో శరీరశాస్త్రం, శరీర ధర్మశాస్త్రం, వైద్యశాస్త్రం ఒప్పుడు అత్యున్నత స్థాయికి వెళ్లాయి. ముఖ్యంగా యోగ విద్య గొప్ప పరిమితిని సూచిస్తుంది. గొప్ప ప్రపంచ జీవశాస్త్ర వేత్తలలో ఒకడైన ప్రొఫెసర్ జె. బి. ఎస్. హాల్డేన్, ప్రాచీనహిందువులలో కొందరికి తెలిసిన శరీరధర్మశాస్త్రరహస్యాలు ఈనాటి పాశ్చాత్య శాస్త్రవేత్తలకు తెలియవని అన్నాడు.

కాని ఆనాటి సాంఘిక వ్యవస్థలోని లోపాలవల్ల ఈ జ్ఞానం శిథిలమైపోయింది. దాన్ని తిరిగి పొందించటానికి మన ప్రభుత్వం కృషిచేయవలసి వుంది. దేశీయ వైద్యవిధానాల పునరుద్ధరణకు కూడా ఇప్పుడిప్పుడే అందోళన పొసుతున్నది.

మన పూర్వీకులకు అన్నీ తెలుసు వని చంకలు గుద్దుకోవటం యెంత అశాస్త్రీయమో, వారికి ఏమీ తెలియదనుకోవటమూ అంత అశాస్త్రీయమే. కాకపోతే కానిసత్వంలో చాలా కాలం ఉండినకారణంచేతమనవాళ్ళు ఇటువంటి వైఖరి అవలంబించారు. సాంఘిక వ్యవస్థలో మార్పులరగగానే ఈ వైఖరి మారుతుంది రష్యాలో సోషలిస్టువ్యవస్థ ఏర్పడ్డాక ప్రాచీన ఓషధులు పునరుద్ధరించ బడటమేగాక, హోమియోపతీ మొదలైన చికిత్సా విధానాలు ప్రోత్సహించ బడ్డాయి. గత యుద్ధంలోగాయపడ్డ సోవియట్ సైనికుల విరిగిన ఎముకలు కలపటానికి కొన్ని ఓషధులు వాడినట్టూ, అవి అద్భుతంగా పనిచేసినట్టూ తెలుస్తుంది

ఇతర దేశాలలో కూడా పూర్వకాలంలో జీవశాస్త్రవిజ్ఞానం అభివృద్ధి అయినట్టు ఆధారా లున్నాయి. బాబిలోన్‌లో పురాతత్వ పరిశోధకులు మట్టితో చేసినశాస్త్రం, ఇతర శరీర భాగాలూ తవ్వితీశారు. అక్కడి ప్రాచీనులకు శరీరశాస్త్రం బాగానే తెలుసుగాని, శరీరతత్వజ్ఞానం అంత బాగా లేనట్టు కనబడుతుంది. బుద్ధికి కేంద్రం హృదయమని వారు నమ్మారట!

ప్రాచీన ఈజిప్ట్ దేశస్తులు శస్త్ర చికిత్సను బాగా అభివృద్ధి చేశారు అక్కడ వైద్యవిద్యాలయాలు కూడా ఉండేవి.

వైద్యజ్ఞానం ప్రాచీన బాబిలోన్, ఈజిప్ట్‌లనుంచి గ్రీసుకు చేరింది క్రీస్తుకు పూర్వం కొలంగాడు శతాబ్దాలలో జీవించిన హిపోక్రాటిస్ గొప్ప వైద్యవేత్త ఆయన రచనలు అనేకం ఈ నాటికీ దక్కాయి ఆయనకు క్రిములను గురించి తెలిసి ఉండకపోవచ్చునాని అశౌచంవల్ల వ్యాధులు కలుగుతాయని ఆయన సిద్ధాంతీకరించాడు. మన పూర్వీకులు కూడా శుచిత్వానికి గొప్ప ప్రాముఖ్యం ఇచ్చి దాన్ని ఆచారంగా అమలు చేశారు.

గ్రీసుదేశంలో జీవశాస్త్ర జ్ఞానం వైద్యంలోకాక అభివృద్ధి చెందింది క్రీస్తు పూర్వం 384 నుండి 322 దాకా జీవించిన అరిస్టాటిల్ జంతుశాస్త్రం విషయమై ఎంతో ఆసక్తిగల వాడై చెవుల పిల్లులనూ, కుక్కలనూ, పక్షులనూ కోసి పరిశీలించేవాడు. ఇతను 18 వ ఏట వైద్య విద్యాభ్యాసానికిగాను పారిస్ వెళ్లాడు. అక్కడ చదువు నిమిత్తం శవాలనుకోసి పరిశీలించే పద్ధతులూ, ఎంతసేపూ అధ్యాపకులు పాతగ్రంథాలనే ఏకరువుపెట్టేపద్ధతీ అతనికి చిరాకెత్తించాయి. మధ్యలో యుద్ధంఅడ్డం వచ్చి 1537 కు గాని ఇతని విద్యాభ్యాసం పూర్తి అయిందికాదు. ఆతరవాత ఆయన పదువా విశ్వవిద్యాలయంలో శస్త్ర చికిత్సకుడుగానూ, శరీర శాస్త్ర అధ్యాపకుడుగానూ పనిలో ప్రవేశించాడు. ఆరోజులలో విద్యార్థులకు గాలెన్ గ్రంథాల పఠన గ్రంథాలు. అవి పాఠం చెబుతూ అందులోని అంశాలు "శవవ్యవచ్ఛేదం" (శవాలను కోసి చూపించటం) ద్వారా నిరూపించాలి వెసాలియస్ ఆపద్ధతినే విద్యాబోధ సాగించాడు. కాని మాటి మాటికీ గాలెన్ చెప్పిన విషయాలు తప్పని శవాలు రుజువుచేయుచున్నాయి. చివరకు గాలెన్‌తో విసిగిపోయి వెసాలియస్ స్వయంగా శరీర శాస్త్రం ఒకటి రచించి 1543 లో అచ్చువేయించాడు లాటిన్ భాషలో రచించిన ఈగ్రంథం పేరు "మానవ శరీర నిర్మాణంగురించి" (లాటిన్ భాషలో రచించకపోతే ఆ కాలంలోఏగ్రంథానికీ విలువతలేదు!) టిషియన్ అనే ప్రసిద్ధ చిత్రకారుడి శిష్యుడు జాన్ స్టీఫెన్ డికాల్కార్ అనే అతను తప్పుస్తకానికిగాను ముచ్చటైన చిత్రాలు సమకూర్చాడు. ఈగ్రంథం రచించటానికి వెసానియస్ బాలుగేళ్లు తీసుకున్నాడు.

కాని ఈపుస్తకం వెలువడగానే "విజ్ఞులు" దానిమీదపిడుచుకుపడ్డారు (1543 లోనే కోపర్నికస్ సూర్యుడి చుట్టూ భూమి తిరుగుతున్నదనిసిద్ధాంతీకరిస్తూ ఒక గ్రంథం అచ్చువేసి "విజ్ఞులు" ఆగ్రహానికి గురిఅయ్యాడు) "విజ్ఞులు" గాలెన్‌ను సమర్థిస్తూ ఆయన చెప్పినది కాదనటానికి ఈయన ఎవరన్నారు.



సిద్ధార్థుని మహాభినిష్క్రమణాన్ని గురించి చన్నుడు శుద్ధోదనునికి తెలుపుతున్న దృశ్యం. కంటకం (గుర్రం) కన్నీరు కారుస్తూ ఈశోధరపాదాల ముందు మోకరిల్లింది ఇపుడిది నాగార్జునకొండ మ్యూజియంలో ఉన్నది.

—నాగార్జున శిల్పం —బిమల్ రాయ్ సౌజన్యంతో

సినిమా

అన్నపూర్ణావారి తోడుకోడళ్లు

ఈ చిత్రానికి 4వ తేదీన ప్రారంభోత్సవం గావించారు. శరత్ నవల నిమ్మకృతిపైన ఆధారపడి ఈ చిత్రం తీస్తున్నారు

అనుపమావారి బిందుగారబ్బాయి

ఈచిత్రం నిర్మాణం చివరి దశలో పడింది. జూలైనెలలో విడుదల చేయవచ్చునట

ప్రసాద్‌గారి ఇలవేలుపు

ఈ చిత్రం నిర్మాణం పూర్తి అయ్యిందని తెలుస్తూంది. జూన్ ఆఖరి వారంలో విడుదల కావచ్చునట.

ఆనందావారి మేలుకొలుపు

జూపిటర్ వారి ఉమాసుందరి

పైరెండు చిత్రాలలో ఒక చిత్రాన్ని త్వరలో విడుదల చేయటానికి చక్రియా వారు సన్నాహాలు చేస్తున్నారు.

తెలుగులో మధురవీరన్

తమిళనాడులో విజయ వంతంగా నడుస్తున్న పైచిత్రం తెలుగులో తీయటానికిశ్రీరాములునాయుడుగారు సన్నాహాలు చేస్తున్నారు.

తమిళ నిర్మాతలు: తెలుగు మార్కెట్టు

తమిళ నిర్మాతలు తెలుగు చిత్రాలను తీయటం అంత లాభసాటిగా లేదని భావించుకున్నారట. వారి అభిరుచులతో తీసిన చిత్రాలు తెలుగు ప్రేక్షకులను ఏమీ ఆకర్షించటంలేదు.

అందువలన అరవంలో విజయవంతముగా నడచిన చిత్రాలను డబ్బింగు చేసి విడుదల చేస్తున్నారు. తెలుగు చిత్ర నిర్మాతలు కూడాపై పద్ధతులనే అవలంబించుతున్నారు. దొంగ రాముడు, సంతానం తీసిన నిర్మాతలు అరవంలోనికి డబ్బింగుచేసి విడుదల చేస్తున్నారు.

సారధిస్టుడియోస్ హైద్రాబాదు

సారథి అధినేత శ్రీ రామకృష్ణ ప్రసాద్ హైద్రాబాదులో స్టుడియో నిర్మించటానికి స్థలం కొన్నారు ఫ్లోర్ నిర్మాణం కూడా త్వరలో మొదలౌతుందట అక్టోబరుకు హైద్రాబాదులో ఒక చిత్రం తీయటానికి ఏర్పాట్లు చేసుకొంటున్నారని తెలుస్తోంది ప్రస్తుతం మద్రాసులోనే జూలై నెలలో కొత్త చిత్రాన్ని ప్రారంభించుతారు

గౌరీ మహత్యం

ఈ చిత్రం తీయటం చాలవరకు పూర్తి కావచ్చింది ఈ చిత్రాన్ని నేషనల్ ఆర్ట్ డిస్ట్రిబ్యూటర్లు త్వరలో విడుదల చేయటానికి నిశ్చయించారట

బి యస్. రంగారావు మార్కండేయ

ఈ చిత్రంలో పువ్వులు, ఆమె కుమారుడుకూడాపనిచేయుచున్నారట.

తెలుగు చిత్రాలలో తిరోముఖ ధోరణి

ఈసంవత్సరం విడుదల చేయబడిన పౌరాణిక చిత్రాలు, నిర్మాణంలో ఉన్న కొద్ది చిత్రాలు కలిపి సుమారు 15 పౌరాణిక చిత్రాలు ఉన్నాయి ఇవన్నీ ఆంధ్ర ఫిలిం పరిశ్రమను తిరోముఖ ధోరణికి చిహ్నాలు. పౌరాణిక చిత్రాలను వదలి తిరిగి సాంఘిక చిత్రాల కథలకు కొందర్లు తీవ్ర పరిశీలన జరుపుతున్నారని, ఉత్తమ హిందీ చిత్రాలను అనుసరించాలని ప్రయత్నించుతున్నారని తెలుస్తోంది

భారతదేశంపై సోవియట్ డాక్యుమెంటరీ

భారత దేశంపై సోవియట్ కెమారామెన్ తీస్తున్న డాక్యుమెంటరీకి ప్రఖ్యాతగాంచిన ఇల్యా ఎహ్రన్‌బర్గు వ్యాఖ్యానం చేస్తారట

విజయవాడ బాలల చలన చిత్రోత్సవ కమిటీ

పేసవి సెలవుల కారణంగాను, బాలలకు సరియైన చిత్రాలు దొరకనందున కొంతకాలంగా లోగడవలె బాలల కార్యక్రమాలు సరిగా జరుపబడలేదు ఈ నెల తిరిగి జూలై 1 వ తేదీ నుండి వరుసగా కార్టూను చిత్రాలు ఫిలిం డివిజన వారి షార్టులు చూపటానికి నిశ్చయించామని పై సంఘ కార్యదర్శి తెలియ జేస్తున్నారు.

ఆర్. ప్రకాశ్ నిర్యాణం

సుప్రసిద్ధ సినిమాదర్శకుడు ఆర్ ప్రకాశ్ మే 28 వ తేదీన మద్రాసులో మృతిచెందారు వీరు బ్రిటిష్ అమెరికాలలో శిక్షణపొంది, అనేక మూకీలకు, కొన్ని టాకీలకు దర్శకత్వం వహించారు.

కౌలు సంస్కరణల కమిటీ సూచనలు

[4 వ పేజీ తరువాయి]

టట్లు చూడాలి.

(ఇ) పశువుల పెంపకం, పాలక్షేత్రాలు, ఉన్ని వుత్పత్తి క్షేత్రాలు మున్నగు ప్రత్యేక భూములు : ఇప్పటికీ యధార్థంగా వుండి, ప్రభుత్వంచే నమోదు చేయబడిన ఇట్టి క్షేత్రాలను మినహాయించాలి.

(ఈ) ఒకే ఖండంగా వుంటూ, ఎక్కువ పెట్టుబడితోనూ, శీఘ్ర శాశ్వతమైన కట్టడాలతోనూ వుంటూ, మిక్కిలి సమర్థతతో నిర్వహింపబడే క్షేత్రాలను మినహాయించ వచ్చును మినహాయించబడిన ఇటువంటి భూములు ప్రత్యేకమైనబాధ్యతలనూ, విధులనూ నెరవేర్చవలసి వుంటాయి.

6. మిగులు భూముల పంపిణీ

తొలగించబడ్డ కౌలు దార్లకు పంపిణీలో మొదటి అవకాశం యివ్వబడుతుంది. తర్వాత, అనేక వరుసలు సూచిస్తూ వివిధ సభ్యులూ సూచనలు చేశారు. అవి యివి

(i) తొలగించబడిన కవులుదార్లు, జీతగాండ్లు, కనీసక్షేత్రానికి తక్కిన భూములుగల నిరుపేద భూకామందులు.

(ii) తొలగించబడిన కవులుదార్లు, జీతగాండ్లు, ఇతర వ్యవసాయకూలీలు.

(iii) తొలగించబడిన కవులుదార్లు, జీతగాండ్లు, సమానంగా నిరుపేద భూకామందులు, ఇతర భూమిలేని కూలీలు.

(iv) తొలగించబడిన కవులుదార్లు, ఇతరులందరూ సమానంగా పంచుకొనడం.

కనీసపరిమితి (ఫ్లోర్) కంటె తక్కువ ఉన్న భూములన్నిటిని సహకార రంగంక్రింద ఒకేబ్లాక్‌గా సమీకూర్చితే తప్ప, ఫ్లోర్‌ను నిర్బంధంగా ఏర్పరచడంలో అర్థంలేదు సహకార పద్ధతులలో అనేక రకాలను, బూంసహకార సంస్థలు, మార్కెటింగ్ సొసైటీలు వగైరా ఏర్పరచుకొని సమిష్టి వ్యవసాయం చేయవచ్చు. ఇదంతా, అందులో పాల్గొనేవారి సంసిద్ధతపై ఆధారపడివుంటుంది. ఈ రంగంలో పాల్గొనడానికి ప్రజలను ఆకర్షించాలంటే, సీలింగ్ విధించిన తర్వాత వచ్చే మిగులును ఈ రంగంలోకి బదిలీ చేయవచ్చు. చేదఖలు చేయబడిన కౌలుదార్లు, భూమికి సంబంధించిన కార్మికులు భూమిలేని వారు (అలా ఇష్టపడితే) కలిసి ఇందులో పనిచేయవచ్చు.

కనీస భూమిపరిమితి స్థాయిగురించి కొందరుసభ్యులు కుటుంబ పరిమితిలో మూడవవంతు ఉండాలన్నారు. మరి కొందరు సగంఉండాలన్నారు. ఇద్దరు సభ్యులుమాత్రం కనీసపరిమితి (ఫ్లోర్) స్థాయి, ఆర్థికస్థాయి ఒకేరకంగా ఉండాలన్నారు. పైనచెప్పిన విధంగా పునర్నిర్మాణం చేయడంవల్ల కనీసపరిమితి (ఫ్లోర్) విధించడం సాధ్యమైన పక్షాన, సహకార రంగాన్ని నిర్మించడంలో ప్రభుత్వ శక్తిసామర్థ్యాలపైన కనీస పరిమితి (ఫ్లోర్), ఆచరణలోని పరిమితి ఉంటుంది.

పునర్నిర్మాణంపై కమిటీ సూచనలు

1. సీలింగ్ నిర్ణయించినతర్వాత ప్రభుత్వం తీసుకొనే అదనపుభూమినీ, ప్రభుత్వపుభూమినీ మక్కలుముక్కలుగా పంచిపెట్టగూడదు. వీటిని పొందే వారిలో పైగ్రేటుఆసక్తి మనస్తత్వం ఉండదుగనుక వారిని సులభంగా సహకార వ్యవసాయంలోకి తీసుకు రావచ్చు అందుచేత సహకార వ్యవసాయ ప్రాతిపదికపైన అలాంటి భూముల్ని పంచిపెట్టాలి సహకార వ్యవసాయ క్షేత్రాలు ఈ క్రిందివాటిలో ఏదో ఒక రూపంలో వుండవచ్చు.

(అ) భూమిలేనివారు ఒక సహకార సంఘంగా ఏర్పడవచ్చు. వారు సహకార క్షేత్రకౌలుదార్లవుతారు. వారు కౌలు చెల్లించుతూ వుంటారు. వీటిని కౌలుదార్ల సహకార క్షేత్రాలని పిలువవచ్చు.

(ఆ) భూమిలేనివారు సహకార సంఘంగా ఏర్పడవచ్చు. వ్యవసాయ పనిముట్లు, పెట్టుబడివగైరా సమిష్టిగా వుంటాయి. ముఖ్యమైన పనులన్నీ సమిష్టిగానే చేయాలి. కాని అత్యంతశ్రద్ధ, గాఢమైన కృషి చేయడానికిగాను ప్రతికుటుంబానికి ఒక ప్లాట్ కేటాయించబడుతుంది. ఈ ప్లాట్ - కుటుంబపరిమితి లేక ప్రధాన భూపరిమితి - నిర్ణయింపబడలేదు సహకార సంఘంనుండి వారు డిగ్రీడెండులూ, బోనస్సులూ పొందుతారు

(ఇ) సమిష్టి క్షేత్రాలు

1 మూడవ దానిని త్రోసిపుచ్చి, మొదటి రెంటినీ కమిటీ ఆమోదించుతోంది

2 భూకమతాలను తప్పనిసరిగా స్థిరపరచుకోడం, భూకతాలను చీలి ముక్కలు గాకుండా చూడటం అవసరం

3 భూకమతాలను స్థిరపరచేటప్పుడు, ప్రధాన (బేసిక్) కమతం కన్నా తక్కువ ఉన్న కమతాలన్నిటినీ సహకార క్షేత్రాల సమీపానికి తీసుకురావాలి తద్వారా అలాంటి చిన్న భూఖండాలు విచ్ఛిన్నంగా ఎప్పుడైనా సహకార క్షేత్రాలలో చేరడానికి అవకాశం ఉంటుంది.

4 భూమి సంపర్కం జరిగాక, మూడు రకాల క్షేత్రాలుంటాయి సహకార క్షేత్రాలు, కుటుంబ పరిమితికి మించినా, సీలింగ్ కంటె తక్కువగా ఉండే సబ్‌స్టాన్షియల్ క్షేత్రాలు, ఆదాయం సరిపోనివి అంటే కుటుంబ పరిమితికంటె తక్కువ ఉండేక్షేత్రాలు. మంచిసామర్థ్యంగల క్షేత్రాలు కావాలంటే, వ్యవసాయ పరిమాణాలు నిర్ణయించ బడతాయి కాని ఈ ప్రమాణాలుకూడా ప్రభుత్వం ఇచ్చేరుణాలు, ఎరువులు, నీటి పారుదల సౌకర్యాలు మొదలైన వాటిపైన ఆధారపడి వుంటుంది

5. సాధ్యమైతే ప్రతిగ్రామానికీ గ్రామపంచాయితీలు, న్యాయ విచారణ పంచాయితీలు ఉండాలి గ్రామ పంచాయితీలు భూసంస్కరణలను అమలుపరచే అధికారం, భూమికి సంబంధించిన రికార్డులు వగైరా అట్టిపెట్టే అధికారం కల్గియుంటాయి న్యాయవిచారణ పంచాయితీలు, భూమికి సంబంధించిన వివాదాలను పరిష్కరించుతాయి గ్రామ పంచాయితీలను ఎ. బి సి క్లాసులుగా విభజించవచ్చు ప్రతి తరగతికి ఆయా విధులను అప్పగించవచ్చు.

6. కౌలుదార్లు, వ్యవసాయకూలీల ప్రతినిధులులేని గ్రామపంచాయితీలలో, అలాంటివారికి ప్రాతినిధ్యం కల్గేటట్లు కో ఆప్ట్ చేసుకోవచ్చు నామినేషన్లు పనికిరావు.

7. పై విధులను నిర్వర్తించాలంటే, భూమిశిస్తులో 100 కి 20 పాళ్ళు పంచాయితీలకు యీయాలి (మరొక 20 పాళ్ళుకూడా పంచాయితీలకు ఒక మరతుపై యీయవచ్చు, గ్రామంకూడా అంతకు సమానమైన మొత్తాన్ని తమలోతాము చందా వేసుకొని ఇచ్చేపక్షంలో).

స్వీకారం

నవమల్లిక (కథానికలు)
వెల రూపాయి
తెలుగు సాహితీసమితి,
మచిలీపట్టణం.

గోసాయి చిట్కాలు
(వ్యంగ్య వాటికలు)
రచన.
శ్రీ నెంపో
వెల. రు. 0-12-0
కాగడా ప్రచురణలు,
కర్నూల్.

పెన్నేటి పాట (కావ్యం)
రచన విద్వాన్ విశ్వం.
వెల : రు 1-8-0.
తెలంగాణ రచయితల సంఘం,
ప్రతులకు :
విశాలాంధ్ర ప్రచురణాలయం.
విజయవాడ : 2

సోవియట్‌లో తీన్‌బత్తీ చార్‌రస్తా

కాంతారాం నిర్మించిన "తీన్‌బత్తీ చార్‌రస్తా" అనే చిత్రాన్ని "బొంబాయి యువతి" అనేపేరుతో మాస్కోలో 27 సినిమా హాల్సులో ప్రదర్శించ బడింది. సోవియట్ యూనియన్‌లో మొత్తం 400 హాళ్లలో ఒకేసారి ఇది ప్రదర్శించ బడింది. ఈ ఫిలిమ్‌లోని గీతాలు మాస్కోలో చాలా ఇళ్ళల్లో వినబడుతూ ఉన్నాయట.

బర్మా ప్రజాప్రతినిధిసభ (దిగువ సభ) జూన్ 7 న సమావేశం అయింది.

శ్రీ ఏ. కె. రేబెల్లీలో ఇండియన్ కాన్సల్‌గా నియమించబడ్డారు.

మృదువైన మెత్తని జుట్టుకొరకు....

శ్రీవిస్ అమ్లా
తలనూనె

విలువైన ఓషధులు, తదితర పదార్థములతో స్వచ్ఛమైన పెట్రోలియం ఆయిల్‌తో తయారైన శ్రేష్టమైన సువాసన గల తల నూనె.

* జుట్టు పెరుగుదలకు తోడ్పడును
* జుట్టు రాలకుండ నిలుపును
* చుండును నిరోధించును
* మృదుత్వం, కాంతి చ్చును
* చల్లదనం, హాయిని కలుగజేయును
* తీయని సువాసన

తయారు చేయువారు
శ్రీ విస్ పెర్‌ఫ్యూమెరీ వర్క్స్, మద్రాసు-1

పునర్ముద్రణ :

మంగళ సూత్రం

రచన: ప్రేమచంద్

82 పేజీలు వెల 0-12-0.

ప్రతులకు : పోస్టేజి అదనం

విశాలాంధ్ర ప్రచురణాలయం
బకింగ్‌హాంపేటపోస్టు : : విజయవాడ - 2
పీపుల్స్ బుక్ హౌస్
నిజాంషాహిరోడ్ : : హైద్రాబాద్ [దక్కన్]

శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

బాగా అభివృద్ధి చేశాడు. ఈ అరిస్టాటిల్ ప్లాటోకు శిష్యుడు, ప్రపంచాన్నంతనీ జయించటానికి నడుము కట్టి ఇండియాకు కూడా వచ్చిన అలెగ్జాండరు యౌవనుడికి గురువు తానైన స్వయంగా అనేక వైజ్ఞానిక విషయాలు కనిపెట్టటమేగాక, అప్పటివరకూ ఉండిన విజ్ఞానాన్ని క్రోడీకరించి అసంఖ్యాకమైన గ్రంథాలు రచించాడు. ఈయన 500 జంతుజాతులను గురించిరాశాడు అయితే వీటిలో కొన్ని మిథ్యా వృత్తాలు! ఈయన స్వయంగా 50 జాతుల జంతువుల శరీరాలను కోసి పరిశీలించాడు. కోడిగుడ్డులో నుంచి పిల్లబచ్చేలోపుగా కలిగే మార్పులన్నిటినీ గమనించాడు.

అరిస్టాటిల్ శిష్యుడు థియోఫ్రాస్టస్ వృక్షశాస్త్ర జ్ఞానాన్ని విపులంగా అన్వేషించాడు. ఈ విధంగా ప్రాచీన గ్రీకుశాస్త్ర వేత్తల జీవశాస్త్రంలో అనేక శాఖలకు బీజాలు వేశారు.

కాలక్రమాన ఈ సంప్రదాయాన్ని గ్రీకులనుంచి రోమనులు అందిపుచ్చుకున్నారు రోమనుల కాలంలో శాస్త్రవేత్తలలో ప్రఖ్యాతి గన్నవారిద్దరున్నారు, ఇద్దరూ గ్రీకులే వారిలో ఒకడు డెయాస్కొరిడెస్. ఈయన సిరోచర్మవ్యక్తిందు సైనిక వైద్యుడుగా పనిచేశాడు రెండో వాడు గాలెన్. ఈయన మార్కస్ ఔరీలియస్ చక్రవర్తికి వైద్యుడు. శరీర శాస్త్రంలో గాలెన్ నిధి. శరీర నిర్మాణం గురించీ, శరీర ధర్మం గురించీ ఈయన చేసిన రచనలు 15 శతాబ్దులపాటు అమలులో ఉన్నాయి

ప్లినీ అనే రోమను శాస్త్రవేత్త (యోధుడు కూడా) ప్రకృతి శాస్త్రం మీద 37 సంపుటాలు రాశాడు ఇందులో నిజమూ, అబద్ధమూ కూడా చేరి ఉన్నాయి; అయినా అనేక శతాబ్దులపాటు ఇవి జీవించి ఉండటమేగాక, అచ్చు యంత్రాలు వచ్చాక 80 ముద్రణలలో వెలువడ్డాయి రోమనపతనమయాక జీవశాస్త్రం కుప్పకూలి పోయింది. తిరిగి 16 వ శతాబ్దం మధ్యలోగాని ఈ శాస్త్రానికి చైతన్యం రాలేదు.

ఆధునికయుగ ప్రారంభం

1514 డిసెంబరు 31 న బ్రసెల్స్ నగరంలో ఆండ్రియాస్ వెసాలియస్ అనేవాడు జన్మించాడు వాళ్ళ వంశంలో వైద్యులూ, విజ్ఞానులూ హెచ్చు ఇతను స్కూలు విద్యార్థిగా ఉండేటప్పుడే శరీర నిర్మాణం విషయమై ఎంతో ఆసక్తిగల వాడై చెవుల పిల్లులనూ, కుక్కలనూ, పక్షులనూ కోసి పరిశీలించేవాడు. ఇతను 18 వ ఏట వైద్య విద్యాభ్యాసానికిగాను పారిస్ వెళ్లాడు. అక్కడ చదువు నిమిత్తం శవాలనుకోసి పరిశీలించే పద్ధతులూ, ఎంతసేపూ అధ్యాపకులు పాతగ్రంథాలనే ఏకరువుపెట్టేపద్ధతీ అతనికి చిరాకెత్తించాయి. మధ్యలో యుద్ధంఅడ్డం వచ్చి 1537 కు గాని ఇతని విద్యాభ్యాసం పూర్తి అయిందికాదు. ఆతరవాత ఆయన పదువా విశ్వవిద్యాలయంలో శస్త్ర చికిత్సకుడుగానూ, శరీర శాస్త్ర అధ్యాపకుడుగానూ పనిలో ప్రవేశించాడు. ఆరోజులలో విద్యార్థులకు గాలెన్ గ్రంథాల పఠన గ్రంథాలు. అవి పాఠం చెబుతూ అందులోని అంశాలు "శవవ్యవచ్ఛేదం" (శవాలను కోసి చూపించటం) ద్వారా నిరూపించాలి వెసాలియస్ ఆపద్ధతినే విద్యాబోధ సాగించాడు. కాని మాటి మాటికీ గాలెన్ చెప్పిన విషయాలు తప్పని శవాలు రుజువుచేయుచున్నాయి. చివరకు గాలెన్‌తో విసిగిపోయి వెసాలియస్ స్వయంగా శరీర శాస్త్రం ఒకటి రచించి 1543 లో అచ్చువేయించాడు లాటిన్ భాషలో రచించిన ఈగ్రంథం పేరు "మానవ శరీర నిర్మాణంగురించి" (లాటిన్ భాషలో రచించకపోతే ఆ కాలంలోఏగ్రంథానికీ విలువతలేదు!) టిషియన్ అనే ప్రసిద్ధ చిత్రకారుడి శిష్యుడు జాన్ స్టీఫెన్ డికాల్కార్ అనే అతను తప్పుస్తకానికిగాను ముచ్చటైన చిత్రాలు సమకూర్చాడు. ఈగ్రంథం రచించటానికి వెసానియస్ బాలుగేళ్లు తీసుకున్నాడు.

కాని ఈపుస్తకం వెలువడగానే "విజ్ఞులు" దానిమీదపిడుచుకుపడ్డారు (1543 లోనే కోపర్నికస్ సూర్యుడి చుట్టూ భూమి తిరుగుతున్నదనిసిద్ధాంతీకరిస్తూ ఒక గ్రంథం అచ్చువేసి "విజ్ఞులు" ఆగ్రహానికి గురిఅయ్యాడు) "విజ్ఞులు" గాలెన్‌ను సమర్థిస్తూ ఆయన చెప్పినది కాదనటానికి ఈయన ఎవరన్నారు.

అయితే నిజం నెగ్గి తీరుతుంది. వెసాలియస్ ఖ్యాతి హెచ్చింది శస్త్ర చికిత్సలో ఆయన గొప్పస్థానం సంపాదించి 1545 లో అయిదవ చార్లస్ తాజుకు వైద్యుడుగా నియమించబడ్డాడు. ఆయన పుస్తకం 12 ఏళ్ల అనంతరం ద్వితీయముద్రణకు వచ్చింది. అప్పుడాయన గాలెన్‌ను మరింత ధైర్యంగా ఖండించటమేగాక, విజ్ఞానం ప్రత్యక్ష ప్రయోగ పరిశీలన ద్వారా అభివృద్ధి అవుతుందిగాని పాత గ్రంథాలను పట్టుకు వేళ్ళాడటంవల్ల కాదని అన్నాడు.

యూరప్‌లో అనేకమంది వైద్యులూ, శస్త్రవైద్యులూ ఈ గ్రంథం ఎంతగానో ఉపయోగపడింది. 16, 17 వ శతాబ్దులలో విరివిగా సాగిన యుద్ధాలలో గాయపడిన అభాగ్యుల బాధ తగ్గించటానికి కొత్త శరీర శాస్త్రం ఎంతగానో తోడ్పడింది.

శరీర ధర్మశాస్త్రం (శరీరంలోని వివిధ భాగాలు చేసేపనిని తెలిపేది.) అభివృద్ధికి రావటానికి దోహదం చేసిన వాడు విలియం హార్వే అనే లండను నగరవాసి (1578-1657).

హార్వేకు పూర్వం రక్తనాళాలలో రక్తం ముందుకూ వెనక్కూ ప్రవహిస్తూ ఉంటుందని భావించేవారు. ఈ నాళాలలో ఒకవైపు తోస్తే తెలుపుకుని, రెండో వైపునుంచి తోస్తే మూసుకుని తలుపులాంటి "వాల్వ్" లుండి, నాళాలలో రక్తం ఎప్పుడూ ఒకే వైపు ప్రవహిస్తుందనీ, సిరలలో (దుష్ట